క్లుప్తంగా

ప్రారంభోత్సవానికి సిద్ధంగా నూకాంబిక ఆలయం



తిమ్మరాజుపేటలోని నూకాంబిక అమ్మవారి ఆలయం

మునగపాక: మండలంలోని తిమ్మరాజుపేటలో నిర్మిస్తున్న నూకాంబిక అమ్మవారి ఆలయం పనులు దాదాపు పూర్తికావచ్చాయి. ఈ నెల 26న ఆలయం ప్రారంభించేందుకు ఏర్పాట్లు చేస్తున్నారు. సమరసత సేవా ఫౌండేషన్, తిరుమల తిరుపతి దేవస్థానం శ్రీవాణి ట్రస్ట్ ఆర్థిక సహకారంతో తిమ్మరాజుపేటలో నూకాంబిక అమ్మవారి ఆలయాన్ని నిర్మిస్తున్నారు. ప్రారంభోత్సవానికి సన్నాహాలు వేగవంతం చేస్తున్నామని ఫౌండేషన్ నిర్వాహకులు తెలిపారు.

ఫ్లయింగ్ స్క్వాడ్ ముమ్మర తనిఖీలు



అన్నవరం రోడ్డులో వాహనాలు తనిఖీ చేస్తున్న ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్

కోటవురట్ల: ఎన్నికల ప్రచారాలు జోరందుకున్న వేళ ఫ్లయింగ్ స్క్వాడ్ తనిఖీలు ముమ్మరమయ్యాయి. ఎన్నికలలో ఓటర్లను ప్రలోభపెట్టేందుకు డబ్బు, మద్యం అక్రమ రవాణా జరగకుండా ఎన్నికల సంఘం పటిష్ట చర్యలు తీసుకుంది. ఈ నేపథ్యంలో ఎన్నికల ప్రచారాలు జరిగే గ్రామాలపై ఫ్లయింగ్ స్క్వాడ్ నిఘా పెడుతోంది. ఆయా రహదారుల్లో వాహనాల తనిఖీ చేపడుతున్నారు. అన్నవరం రోడ్డులో ఫ్లయింగ్ స్క్వాడ్ టీమ్ శుక్రవారం ముమ్మర తనిఖీలు నిర్వహించారు. వాహనాలు ఆపి డిక్కీలు, బ్యాగులను క్షుణ్ణంగా పరిశీలించారు.

ఇంగ్లీష్‌పై పట్టు సాధించాలి



జల్లూరు జెడ్పీ హైస్కూల్లో విద్యార్థులకు సూచనలు ఇస్తున్న డిప్యూటీ డీఈవో అప్పారావు

కోటవురట్ల: విద్యార్థులు చదువుపై దృష్టి కేంద్రీకరించి ఉన్నతంగా ఎదగాలని డిప్యూటీ డీఈవో పెన్నాడ అప్పారావు కోరారు. జల్లూరు జెడ్పీ హైస్కూల్‌ను ఆయన శుక్రవారం సందర్శించి విద్యార్థుల అభ్యసన సామర్థ్యాలు పరీక్షించారు. టెస్ట్ ఆఫ్ ఇంగ్లిష్ యాజ్ ఎ ఫారెన్ లాంగ్వేజ్ (టీవోఈఎఫ్ఎల్) పరీక్షపై విద్యార్థులకు పలు సూచనలు చేశారు. ఇంగ్లిష్ భాషపై ప్రతి విద్యార్థి పట్టు సాధించాలని సూచించారు. క్రమశిక్షణతో మెలగి లక్ష్యాలను సాధించాలన్నారు. హెచ్ఎం శ్రీనివాసమూర్తి, ఉపాధ్యాయులు ఉన్నారు.

అధికలోడుతో వెళుతున్న వాహనాలపై కేసులు



నాగవరం వద్ద వాహనాలు తనిఖీ చేస్తున్న ఎస్ఐ ప్రసాదరావు

మునగపాక : మండలంలోని నాగవరం హైవేలో శుక్రవారం సాయంత్రం ఎస్ఐ పి.ప్రసాదరావు వాహన తనిఖీలు నిర్వహించారు. అధికలోడుతో వెళుతున్న వాహనాలను గుర్తించి రూ.5,51,110 మేర జరిమానా విధించారు. పరిమితికి మించి వాహనాల రాకపోకలు జరిగితే చర్యలు తప్పవని హెచ్చరించారు. ఇటీవల రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో వాహన చోదకులు జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.

విద్యుత్ సరఫరాకు అంతరాయం

యలమంచిలి రూరల్: మండలంలోని కొత్తలి 11కేవీ ఫీడర్ పరిధిలో విద్యుత్ లైన్ల నిర్వహణ పనుల కారణంగా నేటి నుంచి ఈ నెల 15వ తేదీ వరకు ప్రతి రోజూ మధ్యాహ్నం 3 గంటల నుంచి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్టు అనకాపల్లి డివిజన్ ఏపీఈపీడీసీఎల్ ఈఈ ఆపరేషన్ మీడియాకు తెలిపారు.

మరింత అభివృద్ధి, సంక్షేమం కోసం ఓటెయ్యండి

- వైఎస్సార్‌సీపీతోనే అన్ని వర్గాలకు మేలు
- పాయకరావుపేట ఎమ్మెల్యే అభ్యర్థి కంబాల జోగులు విస్తృత ప్రచారం



ఫ్యాను గుర్తుకు ఓటేసి గెలిపించాలని కోరుతున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగులు



అన్నవరంలో ఎన్నికల ప్రచారం నిర్వహిస్తున్న ఎమ్మెల్యే అభ్యర్థి జోగులు

కోటవురట్ల: అమ్మా బాగున్నారా... మీ రెండు ఓట్లు ఫ్యాను గుర్తుపై వేసి ఎమ్మెల్యేగా నన్ను, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును అత్యధిక మెజారిటీతో గెలిపించాలి అంటూ పాయకరావుపేట నియోజకవర్గ ఎమ్మెల్యే అభ్యర్థి, రాజాం ఎమ్మెల్యే కంబాల జోగులు అభ్యర్థించారు. ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరిస్తూ ఈ సంక్షేమం కొనసాగాలన్నా, మరింత ఆసరా కావాలన్నా మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డి ప్రభుత్వాన్నే తిరిగి తెచ్చుకోవాలంటూ కోరారు. మండలంలోని అన్నవరం, సుంకపూరు, యండపల్లి గ్రామాలలో వైఎస్సార్‌సీపీ ఎన్నికల ప్రచారాన్ని ఆయన శుక్రవారం నిర్వహించారు. మహిళలు అపూర్వ స్వాగతం పలికి హారతులిచ్చారు. అవ్వాతాతలు మా ఓటు ఫ్యాను గుర్తుకే అంటూ ఉత్సాహంగా చెప్పారు. ఆయన వెంట వీధుల్లో స్వచ్ఛందంగా పెద్ద సంఖ్యలో మహిళలు తరలివచ్చారు. వృద్ధులు ఉత్సాహంగా వైఎస్సార్‌సీపీ జెండా చేతపట్టి ప్రచారంలో సందడి చేశారు. ఈ సందర్భంగా కంబాల జోగులు మాట్లాడుతూ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి వృద్ధులకు అండగా ఉంటూ వారు ధైర్యంగా బతికేందుకు భరోసా ఇచ్చారని, చిన్నారులకు బంగారు భవితను ఇచ్చేలా అమ్మ ఒడి పథకంతో మహిళలకు ఆసరాగా నిలిచారని తెలిపారు. నాడు–నేడు ద్వారా ప్రభుత్వ పాఠశాలలను కార్పొరేట్ స్కూల్స్‌గా మార్చిన ఘనత జగన్‌మోహన్‌రెడ్డిదే అన్నారు. కరోనా వంటి విపత్కర పరిస్థితుల్లో కూడా ప్రజలకు సంక్షేమాన్ని అందించారని గుర్తు చేశారు. ఇచ్చిన హామీలను 99 శాతం నెరవేర్చి చరిత్ర సృష్టించారన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష, ఫ్యామిలీ డాక్టర్ కాన్సెప్ట్‌తో ఇంటికే వైద్య సేవలను అందించారన్నారు. పల్లెల్లో గ్రామ సచివాలయం, రైతు భరోసా కేంద్రం, వెల్‌నెస్ సెంటర్ వంటి అధునాతన భవనాలను నిర్మించి సమస్త సేవలను అందుబాటులోకి తీసుకొచ్చారన్నారు. మళ్లీ జగన్‌మోహన్‌రెడ్డికి ముఖ్యమంత్రిగా అవకాశం కల్పిస్తే సంక్షేమంతో పాటు అభివృద్ధి సాధ్యపడుతుందన్నారు. ఎంఎస్ఎంఈ చైర్మన్ డి.వి.సూర్యనారాయణరాజు, వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అదనపు కార్యదర్శి ఆర్.ఎస్ సీతారామరాజు మాట్లాడుతూ పొరపాటున అనైతిక కూటమితో పొత్తు కుదుర్చుకున్న చంద్రబాబుకు ఓటేస్తే సర్వనాశనమే అన్నారు. ప్రజలు విజ్ఞతతో ఆలోచన చేసి ఓటు హక్కును వినియోగించుకోవాలన్నారు. ఎమ్మెల్యేగా కంబాల జోగులు, ఎంపీగా బూడి ముత్యాలనాయుడును ఫ్యాన్ గుర్తుకు రెండు ఓట్లేసి మంచి మెజారిటీతో గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి జిల్లా ఎస్సీ సెల్ జోన్ 1 ఇన్‌చార్జ్ సందీప్, వైఎస్సార్ సీపీ మండల అధ్యక్షుడు కిల్లాడ శ్రీనివాసరావు, రెండో వైస్ ఎంపీపీ చక్కా సుజాత, మాజీ ఎంపీపీ ఎ.వరహాలమ్మ, సర్పంచులు అయ్యపురెడ్డి సుబ్బలక్ష్మి, చిటికెల కాశీలక్ష్మి, జి.పావని, ఎంపీటీసీ శెట్టి రమణమ్మ, మాజీ సర్పంచ్ వరహాలమ్మ, పార్టీ నాయకులు శింగంపల్లి కిషోర్, రామచంద్రరావు, సన్యాసిదేముళ్లు, రాజులనాయుడు, బాబ్జీ, టి.నారాయణరావు, దొడ్డి రమేష్, శానాపతి రామునాయుడు, లాలం సన్యాసినాయుడు, పాత్రునాయుడు, ఎస్.వి.రమణమూర్తి, గొర్లె నానిబాబు పాల్గొన్నారు.

జగనన్న పాలనలో బడుగు వర్గాల అభ్యున్నతి

- సంక్షేమ పాలనకు అండగా నిలవండి
- ఫ్యాన్ గుర్తుపై ఓటేయండి
- దిబ్బపాలెం సెజ్ కాలనీలో ఎమ్మెల్యే కన్నబాబు ప్రచారానికి విశేష స్పందన



దిబ్బపాలెం సెజ్ కాలనీలో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఎమ్మెల్యే కన్నబాబు,పార్టీ నేతలు

అచ్యుతాపురం: పేద,బలహీన వర్గాలతో పాటు మహిళల అభ్యున్నతికి కృషి చేస్తున్న వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో మళ్లీ గెలిపించాలని ఎమ్మెల్యే యు.వి.రమణమూర్తిరాజు (కన్నబాబు) అన్నారు. అచ్యుతాపురం మండలంలోని దిబ్బపాలెం ఎస్ఈజెడ్ కాలనీలో శుక్రవారం ఎమ్మెల్యే తన ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఆయన ప్రచారానికి అనూహ్య స్పందన లభించింది. ఎటువంటి సమస్య వచ్చినా నేరుగా తన వద్దకు రావొచ్చని ఆయన పిలుపునిచ్చారు. వచ్చే నెల 13వ తేదీన జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి ఎంపీ, ఎమ్మెల్యే అభ్యర్థుల్ని గెలిపించాలని కోరారు. ప్రచారంలో భాగంగా కనిపించిన వృద్ధులను ఆయన ఆప్యాయంగా పలకరించారు. డీసీసీబీ మాజీ చైర్మన్ సుకుమారవర్మ, వైఎస్సార్ సీపీ నేతలు పాల్గొన్నారు.

వైఎస్సార్‌సీపీ గెలుపు కోసం మేము సైతం...



యండపల్లిలో రాజీనామా పత్రాలతో వలంటీర్లు



అచ్యుతాపురం ఎంపీడీవో కార్యాలయం వద్ద రాజీనామా పత్రాలు చూపిస్తున్న వాలంటీర్లు

కోటవురట్ల: జగనన్న గెలుపులో మేమూ భాగస్తులవుతాం..ఉన్నత ఆశయాలు కలిగిన జగనన్నను మళ్లీ సీఎంగా చేసుకునేందుకు సైనికులుగా మారుతున్నాం..అందుకే మా పదవులకు రాజీనామా చేస్తున్నాం అంటూ వలంటీర్లు మూకుమ్మడి రాజీనామాలు చేశారు. యండపల్లి గ్రామ సచివాలయానికి చెందిన 12 మంది వలంటీర్లు శుక్రవారం తమ రాజీనామా పత్రాలను సచివాలయంలో సమర్పించారు. వారు మాట్లాడుతూ ఇకపై వైఎస్సార్ సీపీ గెలుపు కోసం పాటుపడతామని స్పష్టం చేశారు. స్వేచ్ఛగా ఎన్నికలలో పాల్గొని మళ్లీ సీఎంగా జగనన్నను తీసుకొచ్చుకునేందుకు కృషి చేస్తామని తెలిపారు.

11 మంది వలంటీర్ల రాజీనామా

అచ్యుతాపురం: అచ్యుతాపురం మండలంలోని వెదురువాడకు చెందిన 11 మంది వాలంటీర్లు శుక్రవారం రాజీనామా చేశారు.ఈ మేరకు ఎంపీడీవో సురేశ్‌కుమార్‌కు రాజీనామా పత్రాలు సమర్పించారు.

21 మంది వలంటీర్లు రాజీనామా

రాంబిల్లి : మండలంలో పలు గ్రామాలకు చెందిన 21 మంది వలంటీర్లు శుక్రవారం రాజీనామా చేసారు. వెల్చూరు గ్రామానికి చెందిన ఆరుగురు, లాలకోడూరు గ్రామానికి చెందిన 12 మంది, కొప్పుగొండుపాలెంకు చెందిన ముగ్గురు వలంటీర్లు రాజీనామా చేసి సంబంధిత లేఖలను ఎంపీడీవో ఎస్. వెంకటాచలంకు అందజేశారు. ఇప్పటికే పలు గ్రామాలకు చెందిన 56 మంది రాజీనామా చేయగా తాజాగా మరో 21 మంది రాజీనామా చేశారు. దీంతో 77 మంది ఇప్పటివరకు రాజీనామా చేశారు.

గెలుపే లక్ష్యంగా సమష్టిగా పనిచేయండి



పార్టీలో చేరిన వారితో ఎమ్మెల్యే కన్నబాబు

రాంబిల్లి : సంక్షేమం, అభివృద్ధి లక్ష్యంగా పనిచేసిన జగనన్నను మరోసారి ఆశీర్వదించాలని ఎమ్మెల్యే యు.వి. రమణమూర్తిరాజు(కన్నబాబు) అన్నారు. శుక్రవారం జడ్.చింతువా పంచాయతీ వెంకయ్యపాలెం గ్రామం టీడీపీకి చెందిన పలువురు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఉమ్మిడి దేముడు, మైలపల్లి బంగారమ్మ, మైలపల్లి బంగారు చిట్టి, ఉమ్మిడి లక్ష్మి, మైలపల్లి దేవుడు, కొవిరి వెంకటేశ్వర్లు, ఉమ్మిడి రాజు, చింతకాయల దేవుడు, కొవిరి నూకమ్మ, మైలపల్లి దేముడు తదితరులు వైఎస్సార్‌సీపీలో చేరారు. ఎమ్మెల్యే కన్నబాబు వారికి కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, మే 13న జరిగే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి తనను ఎమ్మెల్యేగా మరోసారి గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో డీసీసీబీ మాజీ చైర్మన్ ఉప్పలపాటి సుకుమారవర్మ, ఎంపీపీ జి. శిరీషశ్రీనుబాబు, జెడ్పీటీసీ ధూళి నాగరాజు, వైఎస్సార్‌సీపీ మండల అధ్యక్షుడు పిన్నంరాజు కిషోర్‌రాజు, మండల సచివాలయ కన్వీనర్ కొవిరి రామకృష్ణ పాల్గొన్నారు.

అభివృద్ధి చూసి మద్దతివ్వండి



కంటోన్మెంట్‌లో ప్రచారం నిర్వహిస్తున్న నాయకులు



మునగపాకలో ఇంటింటా ప్రచారం

పాయకరావుపేట : రాష్ట్రంలో త్వరలో జరగనున్న ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సంక్షేమానికి ఓటర్లు అందరూ సహకరించాలని నాయకులు శుక్రవారం ప్రచారం నిర్వహించారు. పట్టణంలో గల కంటోన్మెంట్ ఏరియాలో వైఎస్సార్‌సీపీ నాయకులు, జెడ్పీటీసీ లంక సూరిబాబు, పార్టీ జిల్లా ప్రచార విభాగం అధ్యక్షుడు సాయిబాబా, పార్టీ మాజీ మండల అధ్యక్షుడు బాబూరావు ఇంటింటికి తిరిగి ప్రచారం సాగించారు. మే 13న జరగబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి వైఎస్సార్‌సీపీ విజయానికి కృషి చేయాలన్నారు. ప్రచార కార్యక్రమంలో ఉపసర్పంచ్ జగతా భవానీ శ్రీనివాస్, అన్నవరం దేవస్థానం డైరెక్టర్ సుందర్రావు, పట్టణ ఎస్సీ సెల్ అధ్యక్షుడు డి.నానాజీ, పంచాయతీ వార్డు సభ్యులు మహేష్, జగతా శ్రీను, ముక్కుడుపల్లి దాను, పార్టీ నాయకులు నాగరాజు,సత్తిబాబు, వీరబాబు, నాగేశ్వరరావు పాల్గొన్నారు.

మునగపాక: వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి ప్రతి ఒక్కరూ సహకరించాలని వైఎస్సార్‌సీపీ మండల కన్వీనర్ ఆడారి అచ్చియ్యనాయుడు కోరారు. వైఎస్సార్‌సీపీ ఎంపీ,ఎమ్మెల్యే అభ్యర్థులు బూడి ముత్యాలనాయుడు, రమణమూర్తిరాజులను గెలిపించాలని కోరుతూ శుక్రవారం రాత్రి మునగపాక, నాగులాపల్లి, వాడ్రాపల్లి, తిమ్మరాజుపేట, గణపర్తి తదితర గ్రామాల్లో ఇంటింటా ప్రచారం చేశారు.

ఘనంగా ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం



మూలకొత్తూరులో ఆంజనేయస్వామిని దర్శించుకుంటున్న సూర్యనారాయణ తదితరులు

రాంబిల్లి: గోకివాడ శివారు మూలకొత్తూరు గ్రామంలో శుక్రవారం ఆంజనేయస్వామి ఆలయ వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. యలమంచిలి నియోజకవర్గ సచివాలయ కన్వీనర్ ఎస్.వి. సూర్యనారాయణ, గోకివాడ సచివాలయ కన్వీనర్ ద్వారపురెడ్డి గోవిందరావుతో పాటు పలువురు భక్తులు ఆంజనేయస్వామిని దర్శించుకొన్నారు. దాతల ఆర్థిక సాయంతో సమకూర్చిన చీరలు, దుప్పట్లను సూర్యనారాయణ చేతుల మీదుగా అందజేశారు. అన్న సమారాధన కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో కిషోర్, గంగరాజు, మహేశ్వరరావు, రాము పాల్గొన్నారు.

ఓటుహక్కు వినియోగంపై అవగాహన



రాజయ్యపేటలో అవగాహన ర్యాలీ నిర్వహిస్తున్న దృశ్యం

నక్కపల్లి : పద్దెనిమిదేళ్లు నిండిన వారు ఓటు హక్కు నమోదు చేయించుకోవాలని, ప్రతి ఒక్కరూ ఓటు హక్కువినియోగించుకోవాలని, ఓటు వజ్రాయుధం లాంటిదని బలమైన ప్రజాస్వామ్య వ్యవస్థను ఏర్పాటు చేసుకోవాలంటూ ఐకేపీఆధ్వర్యంలో శుక్రవారం అవగాహన కార్యక్రమం జరిగింది. ఓటర్స్ ఎడ్యుకేషన్ అండ్ ఎలక్ట్రోరల్ పార్టిసిపేషన్ వారి ఆధ్వర్యంలో రాజయ్యపేట,నక్కపల్లి పంచాయతీల్లో ఈ కార్యక్రమం నిర్వహించారు. కళాజాత బృందాలు సాంస్కృతిక కార్యక్రమాలు ర్యాలీలు, సదస్సుల ద్వారా ఓటర్లకు అవగాహన కల్పించారు. మే 13న జరిగే పోలింగ్‌లో అందరూ ఓటింగ్‌లో పాల్గొనాలని సూచించారు.

ఇంటర్ ఫలితాల్లో శ్రీ ప్రకాష్ విద్యార్థుల విజయభేరి



టి.వెన్నెల



సాయి శ్రీనివాస్



కె.లాస్య నందిని



సాయి నిహారిక



ఎస్.మేఘన

పాయకరావుపేట : శుక్రవారం విడుదలైన ఇంటర్ ఫలితాలలో శ్రీ ప్రకాష్ విద్యార్థులు విజయభేరి మోగించారు. ఎంపిసి ద్వితీయ సంవత్సరంలో టి.వెన్నెల 982/1000, డి.డి. సాయి శ్రీనివాస్ 980/1000 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, బైపీసీ ద్వితీయ సంవత్సరం నందు కె.లాస్య నందిని 979/1000 మార్కులతో అగ్రస్థానంలో నిలిచారు. ఎంపీసీ ప్రథమ సంవత్సరంలో డి.వి.ఎల్ సాయి నిహారిక 464/470, ఎస్.మేఘన 463/470 మార్కులతో అగ్రస్థానంలో నిలవగా, బైపీసీ ప్రథమ సంవత్సరంలో జి.వర్షిణి 428/440 అగ్రస్థానంలో నిలిచారు. తమ విద్యార్థులు అత్యుత్తమ మార్కులు సాధించడం పట్ల విద్యాసంస్థల సంయుక్త కార్యదర్శి విజయ్ ప్రకాష్ హర్షం వ్యక్తం చేశారు.

మంచి చేసిన ప్రభుత్వాన్ని ఆశీర్వదించండి



గూండ్రుబిల్లిలో ఇంటింటి ప్రచారం చేస్తున్న ఎంపీపీ బోదెపు గోవింద్,వైఎస్సార్‌సీపీ శ్రేణులు

యలమంచిలి రూరల్: సంక్షేమ పథకాలతో ప్రతి కుటుంబానికీ మంచి చేసిన సీఎం వైఎస్ జగన్‌మోహన్ రెడ్డి నేతృత్వంలోని వైఎస్సార్‌సీపీ ప్రభుత్వాన్ని వచ్చే ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించాలని ఎంపీపీ బోదెపు గోవింద్ ఓటర్లను కోరారు. శుక్రవారం రాత్రి గూండ్రుబిల్లిలో ఆయన స్థానిక వైఎస్సార్‌సీపీ శ్రేణులతో కలిసి ఇంటింటి ప్రచారం నిర్వహించారు. మే 13న జరగబోయే పోలింగ్‌లో మరోసారి ఫ్యాన్ గుర్తుపై ఓటు వేసి యలమంచిలి ఎమ్మెల్యేగా కన్నబాబురాజు, అనకాపల్లి ఎంపీగా బూడి ముత్యాలనాయుడులను అధిక మెజార్టీతో గెలిపించాలని ఓటర్లను అభ్యర్థించారు. యలమంచిలి మార్కెట్ కమిటీ చైర్మన్ ఎర్రయ్యదొర, సర్పంచ్ నంబారు అప్పారావు, వైఎస్సార్‌సీపీ నాయకులు నూకేశ్వరరావు,వర్రే గాంధీ,మాణిక్యం,కొల్లి అప్పారావు,నూకరాజు,గోవిందు,నానాజీ, హనుమంతు, నర్సింహం పాల్గొన్నారు.

మహిళల మద్దతు జగనన్నకే



ఉపాధి కూలీలతో మాట్లాడుతున్న బొలిశెట్టి శారదాకుమారి, ఎంపీపీ, జెడ్పీటీసీ తదితరులు



పశుగ్రాసం తెస్తున్న రైతుకు ఫ్యాను గుర్తుకు ఓటు వేయాలని అభ్యర్థిస్తున్న శారదాకుమారి

ఎస్.రాయవరం : పేద ప్రజలకు జగనన్న చేసిన మేలును చూసి రానున్న ఎన్నికల్లో మద్దతు పలకాలని మహిళా కూలీలను ఎస్.రాయవరం మండల మహిళా నాయకులు, మాజీ ఎంపీపీ బొలిశెట్టి శారదాకుమారి కోరారు. వమ్మవరం గ్రామంలో వైఎస్సార్‌సీపీ అభ్యర్థి కంబాల జోగులకు మద్దతుగా శుక్రవారం ఎన్నికల ప్రచారం నిర్వహించారు. గ్రామంలో పొలం పనులకు వెళ్లిన వారిని సహితం పొలాల వద్దకు వెళ్లి శారదాకుమారి ఫ్యాను గుర్తుకు ఓటు వేయమని అడిగారు. దీంతో జగనన్న పేరు, ఫ్యాను గుర్తు చెప్పగానే ×మేమంతా ఆ బాబుకే ఓటు వేస్తామని, మరలా జగనన్నే సీఎం కావాలని బదులిచారు. మా మహిళలు ఎవరికీ చెప్పవద్దు.. మా ఇంట్లో మగవారికి కూడా చెప్పి ఫ్యాను గుర్తుకు ఓటు వేయిస్తాం..అంటూ వారు చిరునవ్వులతో స్వాగతించారు. దీంతో నాయకులంతా రెట్టించిన ఉత్సాహంతో ప్రచారం ముమ్మరం చేశారు. ఎంపీపీ కోన లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, సర్పంచ్ పాలపర్తి పాపారావు, ఎంపీడీసీ బాలం సూరిబాబు, వైఎస్సార్‌సీపీ నాయకులు గొంతిన సత్యనారాయణ, కొక్కిర్లపాటి కాశీ విశ్వనాథ్, మాజీ సర్పంచ్ చిందాడ మంగ, షేక్ జైనా బీబీ, రాయి రామరాజు, కర్రి మహేష్, తలారి రాము, కొవ్వూరి చిన సత్యనారాయణరాజు, ఐవీ రత్నం తదితరులు ప్రచారంలో పాల్గొన్నారు.

ఇంటర్‌లో సత్తా చాటిన కేజీబీవీ విద్యార్థినులు



అనూరాధ (951)



అనూష (ఎంపీసీ)



మల్లిక (బైపీసీ)

కోటవురట్ల: ఇంటర్మీడియట్ పరీక్ష ఫలితాల్లో కేజీబీవీ విద్యార్థులు ప్రతిభ చాటారు. ఇంటర్ ద్వితీయ సంవత్సర ఫలితాల్లో శతశాతం ఉత్తీర్ణత సాధించి సత్తా చాటారు. 14 మంది విద్యార్థినులు పరీక్షలకు హాజరు కాగా 14 మంది మంచి మార్కులతో ఉత్తీర్ణత సాధించినట్టు కేజీబీవీ ఎస్వో సరితాదేవి తెలిపారు. ఆర్.అనూరాధ 951 మార్కులతో ప్రథమ స్థానంలో నిలవగా ఎస్.భవానీ 908 మార్కులతో ద్వితీయ, ఆర్. మంగమ్మ 875 మార్కులతో తృతీయ స్థానం పొందినట్టు తెలిపారు. వీరిని అధ్యాపక బృందం అభినందనలు తెలిపింది. ప్రథమ సంవత్సరంలో 19 మంది విద్యార్థినులకు 18 మంది పరీక్షలు రాయగా 16 మంది ఉత్తీర్ణత సాధించినట్టు తెలిపారు. ఎస్.హేమదుర్గ 399 మార్కులతో ప్రథమ, జి.భాగ్యశ్రీ 385 మార్కులతో ద్వితీయ, జె.భువనేశ్వరి 369 మార్కులతో తృతీయ స్థానంలో నిలిచినట్టు తెలిపారు.

ఇంటర్‌లో గురుకుల విద్యార్థులు ప్రతిభ

నక్కపల్లి: ఇంటర్‌పరీక్షా ఫలితాల్లో నక్కపల్లి బీఆర్ అంబేద్కర్ గురుకుల పాఠశాల విద్యార్థినులు ప్రతిభ కనపరిచారు. శుక్రవారం విడుదలైన ఇంటర్ మొదటి, ద్వితీయ సంవత్సర ఫలితాల్లో అత్యధిక మార్కులు సాధించారు. మొదటి సంత్సరం 51 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరుకాగా 42 మంది ఉత్తీర్ణులయ్యారు.

రెండో సంవత్సరం 62 మందికి గాను 52 మంది ఉత్తీర్ణత సాధించారు. రెండో సంవత్సరం ఫలితాల్లో ఎంపీసీలో బోడపాటి అనుష 881/1000 మార్కులు, బైపీసీలో గుల్ల మల్లిక 937/1000 మార్కులు సాధించారు. మొదటి సంవత్సరం ఫలితాల్లో జార్త భాగ్యశ్రీ 403/470(ఎంపీసీ), పూజారి ప్రేమాన్విత 414/440, బైపీసీ మార్కులు సాధించింది.

పాటిపల్లి మోడల్ స్కూల్లో 82 శాతం ఉత్తీర్ణత

మునగపాక : పాటిపల్లి మోడల్ స్కూల్ ఇంటర్ విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించారు. ప్రథమ సంవత్సరం 70 శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించగా, 82 శాతం ద్వితీయ సంవత్సరం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించినట్టు ప్రిన్సిపాల్ పి.పి.ఎస్ శ్రీలక్ష్మి తెలిపారు. ఎస్.అరుణకుమారి ఎంపీసీలో 961 మార్కులు, యు.శిరీషా బైపీసీలో 959 మార్కులు, పి.మౌనిక బైపీసీలో 919 మార్కులు, పి.మహాలక్ష్మి సీఈసీలో 860 మార్కులు సాధించి మోడల్ స్కూల్‌కు పేరు తీసుకువచ్చారని శ్రీ లక్ష్మి తెలిపారు. కాగా పది పూర్తయిన వారు ఇంటర్‌లో చేరేందుకు మే 20 లోగా దరఖాస్తు చేసుకోవాలని ఆమె కోరారు.

కొక్కిరాపల్లి బాలికల కళాశాల

యలమంచిలి రూరల్: ఇంటర్ ఫలితాల్లో కొక్కిరాపల్లి అంబేడ్కర్ బాలికల గురుకుల కళాశాల విద్యార్థినులు ఉత్తమ ఫలితాలు సాధించారని ప్రిన్సిపాల్ ఎం. మాణిక్యం మీడియాకు తెలిపారు. తమ కళాశాల విద్యార్థులు ద్వితీయ సంవత్సరంలో 94.4 శాతం, మొదటి సంవత్సరంలో 85.5 శాతం ఉత్తీర్ణత సాధించినట్టు చెప్పారు. ద్వితీయ సంవత్సరం విద్యార్థినులు ఎంపీసీ గ్రూపులో ఎ.పావని 956/1000,బైపీసీలో జి.మరియ 951 మార్కులు సాధించి కళాశాలలో మొదటి రెండు స్థానాలు పొందారన్నారు. ఉత్తీర్ణులైన విద్యార్థినులను ఆమె ఈ సందర్భంగా అభినందించారు.

సీఎం బస్సుయాత్రను విజయవంతం చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న బొడ్డేడ ప్రసాద్

ఎస్.రాయవరం : మండలంలో ఈ నెల 20న సీఎం జగన్‌మోహన్‌రెడ్డి మేమంతా సిద్ధం బస్సుయాత్ర అడ్డురోడ్డు మీదుగా కొనసాగనుందని వైఎస్సార్ సీపీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ అన్నారు. అడ్డురోడ్డు వైఎస్సార్‌సీపీ క్యాంపు కార్యాలయం వద్ద శుక్రవారం మండల నాయకులతో సమావేశమయ్యారు. సీఎం సభకు స్వచ్ఛందంగా ప్రజలు వచ్చేలా గ్రామాల్లో సమాచారం ఇవ్వాలని చెప్పారు. ఎన్నికలకు నెల రోజులు మాత్రమే గడువు ఉందని, పార్టీ నాయకులు నిర్లక్ష్యంగా ఉండవద్దని, గ్రామాల్లో ఏ చిన్న సమస్య ఉన్నా పార్టీ దృష్టికి తీసుకురావాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ జిల్లా కమిటీ కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు, రాష్ట్ర కాపు కార్పొరేషన్ డైరెక్టర్ వీసం రామకృష్ణ, గవర కార్పొరేషన్ డైరెక్టర్ ఉమాదేవి, ఎంపీపీ లోవలక్ష్మి, జెడ్పీటీసీ కాకర దేవి, మాజీ ఎంపీపీ శారదాకుమారి, సర్పంచ్ కర్రి సత్యనారాయణ, అప్పలనరసింహ, శ్రీనుబాబు, కోశెట్టి వెంకటరమణ, కొప్పిశెట్టి సత్యం, పాలపర్తి పాపారావు, కె.గణేష్, ఎంపీటీసీలు సూరిబాబు, వెంకటలక్ష్మి, వైఎస్సార్‌సీపీ నాయకులు శ్రీపతిరాజు, సుబ్బారావు, చోడిపల్లి కోదండ, మధురాజు, దాట్ల రామరాజు, శిగటాపు జోగిరాజు, వెలగా శ్రీను, సీతారామరాజు, గరగా శ్రీను, చల్లపల్లి సత్యనారాయణ, రామకృష్ణరాజు, తూము బుచ్చిబాబు, శ్రీరామ్‌శెట్టి, వైబోయిన సత్యనారాయణ, నానాజీ, దివాణం, రాజారమేష్, నాగంబోయిన శ్రీనివాసరావు, నూకునాయుడు, ఎస్.రాయవరం, కొరుప్రోలు పీఏసీఎస్ చైర్మన్‌లు నాగరాజు, శ్రీరామచంద్రరాజు పాల్గొన్నారు.

మునగపాక: వైఎస్సార్‌సీపీ ఉత్తరాంధ్ర రీజనల్ కో–ఆర్డినేటర్ వైవీ సుబ్బారెడ్డి ఈ నెల 14న మునగపాకలో పర్యటిస్తారని ఆ పార్టీ జిల్లా అధ్యక్షుడు బొడ్డేడ ప్రసాద్ తెలిపారు. స్థానిక బొడ్డేడ క్యాంపు కార్యాలయంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన సమావేశంలో మాట్లాడారు. ప్రతి ఒక్కరూ వైఎస్సార్‌సీపీ అభ్యర్థుల విజయానికి పాటుపడాలన్నారు. సర్పంచ్ అప్పారావు, పార్టీ నేత సంజీవరావు,మాజీ ఉప సర్పంచ్ సత్యనారాయణ పాల్గొన్నారు.